నిషేధం మూన్నాళ్ల ముచ్చటేనా?

● పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం

మణికొండ, అక్టోబర్ 16 : సాంకేతిక విప్లవం, మితిమీరిన ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణం కలుషితవుతున్నది. గ్లాసుల నుంచి విస్తర్ల వరకూ ప్లాస్టిక్‌వే వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం మంచిది కాదని పర్యావరణ పరిరక్షకులు ప్రచారం చేస్తున్న పెడచెవిన పెడుతున్నారు. రోజురోజుకూ నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల్లో ప్లాస్టిక్ వినియోగం అధికమవుతుంది.

నిర్లక్ష్య ధోరణి..

జంట మున్సిపాలిటీల పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన తీసుకువస్తున్నప్పటికీ నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల్లో నిషేధం పడకేసిందనే చెప్పాలి. అధికారుల ప్రతిజ్ఞలు, ఉపన్యాసాలు, ఊకదంపుడు విన్యాసాలుగానే మారాయి. ఉదాసీనత, ప్రజల నిర్లక్ష్య ధోరణి, అవగాహన రాహిత్యంతో నిషేధం ప్రకటనలకే పరిమితమవుతున్నది. వినియోగించిన ప్లాస్టిక్ కవర్లు బహిరంగ, ఇంటి ఆవరణలో దర్శనమిస్తున్నాయి.

శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు..

ప్లాస్టిక్ వాడకంతో ప్రమాదం పొంచి ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దూరదృష్టితో వ్యాపారులు, వినియోగదారులు అవగాహన పెంచుకోవాలి. ప్లాస్టిక్ కవర్లు భూమిలో కలిసి పోయే గుణం లేకపోవడంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నదని హెచ్చరిస్తున్నారు.

స్వచ్ఛందంగా తిరస్కరిస్తేనే మేలు..

వస్తువులు కొనుగోలుకు వెళ్లే క్రమంలో సంచిని తీసుకెళ్లే అలవాటు చేసుకోవాలి. దుకాణాదారులు ఇచ్చే 51 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న కవర్లను తిరస్కరించాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాలిథిన్ కవర్ల వినియోగం తగ్గిస్తే పర్యావరణాన్ని పరిరక్షించిన వాళ్లమవుతాం.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

హిమాయత్‌నగర్, అక్టోబర్16 : చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు బుధవారం ఓప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ కుల గణన చేయాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు అంశాలపై 28న బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు బీసీలు అధిక సంఖ్యల్లో హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

మేయర్ పట్టించుకోదు.. అధికారులు దృష్టిపెట్టరు

ఖైరతాబాద్, అక్టోబర్ 16 : ఆమె నగరానికి మేయర్.. ఓ డివిజన్‌కు కార్పొరేటర్ కూడా. కానీ గెలిపించిన డివిజన్ల ప్రజలను విస్మరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న బస్తీల్లో ప్రేమ్‌నగర్ ఒకటి. జీహెచ్ఎంసీ సర్కిల్ 18 పరిధిలోని బస్తీలోని స్ట్రీట్ నం.10లో నెలల తరబడి మురుగురోడ్డుపై పరుగులు పెడుతోంది. మలమూత్ర వ్యర్థాలు రోడ్డుపైనే వస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పురాతనమైన డ్రైనేజీలైన్ ఉన్నది. పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త లైన్ వేయాల్సి ఉండగా, మేయర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బంది సైతం తాత్కాలికంగా పనులు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారని చెబుతున్నారు. మేయర్ పట్టించుకోకున్నా జీహెచ్ఎంసీ అధికారులైన స్పందించి తమ సమస్యను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

రెండు కోట్ల మంది బీసీలున్నా..
సీఎం పదవికి నోచుకోలేదు



మాట్లాడుతున్న బీసీ కులాల ఐక్యవేదిక జాతీయ గౌరవాధ్యక్షుడు నరహరి

ఖైరతాబాద్, అక్టోబర్ 16 : రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా బీసీ వర్గాలున్నా సీఎం పదవికి నోచుకోవడం లేదని బీసీ కులాల ఐక్యవేదిక జాతీయ గౌరవాధ్యక్షుడు డి.నరహరి అన్నారు. లక్డీకాపూల్‌లోని హోటల్ సెంట్రల్ కోర్టులో ఐక్యవేదిక అధ్యక్షుడు పాండు యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా నరహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలు తమ హక్కుల కోసం అడుక్కొవాల్సిన పరిస్థితి నెలకొందని, బీసీలందరూ ఒకే తాటిపైకి వచ్చి తమ హక్కులు, రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. బీసీ విద్యావంతులు చురుకైన పాత్ర పోషించాలని, రాజకీయంగా బలంగా నిలబడానికి సూచించారు. తమతో కలిసి వచ్చే సామాజిక శక్తుల పునరేకీకరణ జరుగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు పోటీలో నిలబడానికి ఉద్యమ రాజకీయ వ్యవస్థ నిర్మాణం చేయాలని, జిల్లాల్లో ఆ వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి రాజకీయ సదస్సులు నిర్వహించి చైతన్యాన్ని నింపాలన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు డాక్టర్ వినయ్ కుమార్, ఎర్ర సత్యనారాయణ, సి. అశోక్ కుమార్, డి. శంకరన్న, జగన్‌మోహన్ ముదిరాజ్, నిమ్మల వీరన్న, బత్తుల సిద్దేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, మినగ గోపి, సంధ్యారాని, తమ్ముల చెన్నయ్య, విజయ్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

మణికొండ, అక్టోబర్ 16 : మానవ అక్రమ రవాణాను అరికట్టాలని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నార్సింగి మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

ప్రజ్వల స్వచ్ఛంద వ్యవస్థాపకురాలు పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్, సంస్థ కో – ఆర్డినేటర్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. సంస్థ ద్వారా 28 ఏండ్ల నుంచి అనేక కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అన్నిశాఖల సహకారంతో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ అందించి గ్రామాల్లో కూడా కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

శిక్షణలో భారతీయ న్యాయసంహిత, బాల్య వివాహాల నిషేధ చట్టం, టోల్ ఫ్రీ నంబర్స్ 1098 (చైల్డ్ లైన్),100 (పోలీస్),181 (మహిళా హెల్ప్ లైన్),1930 (సైబర్ క్రైం), సైబర్ వెబ్‌సైట్ల ద్వారా ఏవిధంగా ఫిర్యాదు చేయాలో నేర్చుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కోమలి,జ్యోతి, ప్రజ్వల ప్రతినిధులు అంబర్‌సింగ్, చెన్న కేశవ్, జిల్లా కో– ఆర్డినేటర్ శ్రీకాంత్, అశ్రిత, ఎన్జీవో ప్రతినిధి ఉమా మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ సుధారాణి పాల్గొన్నారు.

నార్సింగిలో జరిగిన కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ ఉషారాణిని సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

రూ.45 లక్షలతో ..
వరద నీటి కాల్వల పునర్నిర్మాణం

పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, అక్టోబర్ 16 : రూ.45 లక్షల వ్యయంతో వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీలో వరద నీటి కాలువ పునర్నిర్మాణ పనులు, కొత్త పైపులైన్ పనులు చేపట్టినట్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలిపారు. బుధవారం సోమాజిగూడ డివిజన్ వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీ నుంచి మైత్రి వనం వరకు సీవరేజీ వరద నీటి కాలువ పునర్నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గోపీనాథ్ మాట్లాడుతూ.. పెరిగిన జనాభాకు అనుగుణంగా పైపులైన్ల సామర్థ్యాన్ని పెంపొందించి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీ, అమీర్‌పేట వాసులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు వెచ్చిస్తామని పేర్కొన్నారు. దీర్ఘకాలం నాటి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మాగంటికు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ కృష్ణ చైతన్య, ఏఈ భరత్, కాలనీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, రవీంద్ర, జహీర్, కవిత డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

పుప్పాలగూడలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మణికొండ మున్సిపల్ చైర్మన్ కె.నరేందర్, వార్డు కౌన్సిలర్ పురుషోత్తం

మణికొండ, అక్టోబర్ 16 : ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు పనిచేస్తున్నామని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలో 18వ వార్డులో కౌన్సిలర్ పురుషోత్తంతో కలిసి రూ.50 లక్షల నిధులతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. మణికొండ మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపేందుకు పాటుపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, నాయకులు బాబాని, డీఈఈ శివసాయి, ఏఈ సంజయ్‌కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

తడి -పొడి చెత్తను వేరుచేయాలి

మణికొండ, అక్టోబర్ 16 : తడి, పొడి చెత్తను వేరు చేయాలని, దానిపై అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలోని జంట మున్సిపాలిటీల చెత్త డంపింగ్‌యార్డు కేంద్రాన్ని బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌తో కలిసి కంపోస్టు ఎరువుల తయారీని పరిశీలించారు. శానిటేషన్ సిబ్బంది చొరతో తడి, పొడి చెత్త వేరు చేస్తే కలిగే ప్రయోజనాలు వివరించాలని సూచించారు. ప్రజల సహకారం ఉంటే దాంతో ఆర్థిక వనరులను సాధించవచ్చన్నారు. డంపింగ్ కేంద్రం అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శాటిసేషన్ సూపర్‌వైజర్ సంపత్, నాయకులు రవికాంత్‌రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

వట్టినాగులపల్లిలోని డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కమిషనర్ ప్రదీప్‌కుమార్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ఖైరతాబాద్, అక్టోబర్ 16 : గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన పంజాగుట్టలోని ఓ ప్రైవేట్ దవాఖాన వద్ద చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పంజాగుట్ట అగర్వాల్ ఆస్పత్రి వద్ద బుధవారం 50 ఏండ్ల వరకు ఉన్న ఓ వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. మృతుడి ఎడమ చేతిపై శాంతి, కుడి చేతిపై విజయ, చాతిపై 'బీ' అని తెలుగులో పచ్చబొట్లు ఉన్నాయని, గుర్తుపట్టిన వారు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ నగర కార్యదర్శిగా మోజస్

ముషీరాబాద్ : బీఆర్ఎస్ నగర కార్యనిర్వాహక కార్యదర్శిగా రాంనగర్ డివిజన్ రావులపాటి మోజస్ నియమితులయ్యారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోజస్ ఇదివరకు బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా, డివిజన్ అధ్యక్షుడిగా పని చేశారు. మోజస్ మాట్లాడుతూ.. అన్నివర్గాలను కలుపుకొని పార్టీ పటిష్ఠతకు కృషిచేయనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయడంతోటు ప్రజలపక్షాన, సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని అన్నారు. తనను నగర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సేవాభావంతో పని చేసినప్పుడే గుర్తింపు

కాచిగూడ : సేవాభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని మాజీ సర్పంచ్ రఘురామయ్య అన్నారు. గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు కాలేరు రామకృష్ణ ఆధ్వర్యంలో విశ్రాంత లేబర్ ఆఫీసర్ కాలేరు వెంకటేశం పుట్టినరోజును పురస్కరించుకుని నెహ్రూ నగర్‌లో అన్నదానం, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, నోట్‌బుక్స్ అందజేశారు. రఘురామయ్య మాట్లాడుతూ.. యువత సరైనమార్గంలో పయణిస్తూ సేవలందించే లక్ష్యంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సంతోష్, రాఘవ, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, పెంటం కిషన్, భరత్‌రాజ్ ముదిరాజ్, కాలేరు రాజు, రాజన్, బాచి, అప్ప శ్రీను, మైకిల్ పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా..విద్యుత్ సరఫరా

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వెంగళరావునగర్, అక్టోబర్ 16 : అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాను తమ ప్రభుత్వం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సాయంత్రం వెంగళరావునగర్ డివిజన్, కళ్యాణ్‌నగర్‌లోని తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యూలేటరీ కమిషన్ కార్యాలయ నూతన భవనం విద్యుత్ నియంత్రణ్ భవన్ ప్రారభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రానికి తెలంగాణ విద్యుత్ నియంత్రణ భవనం ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలపై ఆర్థికభారం పడకుండా నియంత్రణ మండలి పనిచేస్తుందని పేర్కొన్నారు. పదేండ్లకు కావాల్సిన పీక్ డిమాండ్‌ను అందుకునేలా ప్రణాళికలు చేపట్టామన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా దేశ జీడీపీను పెంచుతున్నామని.. రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. రైతులకు పంటతో పాటు పవర్ పైన ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కమిషన్‌కు కావాల్సిన సిబ్బంది, సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. సహజ వెలుతురు, జీరో నెట్ బిల్ వంటి సౌకర్యాలతో ఆధునిక దేశాలకు దీటుగా విద్యుత్ నియంత్రణ భవన్ పేరిట కొత్త కార్యాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ప్రైవేటీకరణ పెరుగుతున్న నేపథ్యంలో అవగాహన లేకుండా ప్రాజెక్టులు నిర్మించి ఉత్పత్తి వ్యయం పెంచి ప్రజలపై భారం మోపుతున్న తరుణంలో టీఆర్‌సీ పెట్టుబడిని లెక్కించి ప్రజలపై భారం పడకుండా నియంత్రిస్తుందన్నారు. పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వ విద్యాసంస్థలు ఉన్నతంగా ఎదిగేందుకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. నిర్మాణంలో ఉన్న థర్మల్, పవర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి మరికొన్ని ప్రారంభించి ప్రత్యామ్నాయ వనరుగా వినియోగిస్తామన్నారు. పరిశ్రమలు, ఐటీ రంగం, మల్టీ నేషనల్ కంపెనీలకు సమృద్ధిగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు రచించినట్టు వివరించారు. రెగ్యూలేటరీ కమిషన్‌కు సిబ్బంది కొరత, ఇతర అవసరాలను తీర్చేందుకు తాను ముఖ్యమంత్రితో సమావేశమై దీనిపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రావాల్సి ఉన్నా.. ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో రాలేకపోయారని..వారి పక్షాన సందేశం పంపాలని తనను కోరినట్లుగా వివరించారు. కార్యక్రమంలో టీఆర్‌సీ చైర్మన్ రంగారావు, టెక్నికల్ మెంబర్ మనోహర రాజు, ఫైనాన్స్ మెంబర్ కృష్ణయ్య, సీఎండీలు ముషారఫ్ అలీ ఫారుకి, వరుణ్ రెడ్డి, జె.ఎం.డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళ్యాణ్‌నగర్ లోని తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యూలేటరీ కమిషన్ కార్యాలయ నూతన భవనం విద్యుత్ నియంత్రణ్ భవన్‌ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

కలాం ఏరోస్పేస్ కన్వెన్షన్‌లో..

కలాం ఎరోస్పేస్ సదస్సులో పాల్గొన్న ఎంజీఐటీ విద్యార్థులు, అధ్యాపకులు

మణికొండ, అక్టోబర్ 16 : మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్‌కలాం 93వ జయంతిని పురస్కరించుకుని కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో గండిపేటలోని మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలతో కలిసి నిర్వహించిన క్విజ్ , ప్రాజెక్టు ఎగ్జిబిషన్లలో విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష పరిశోధన సంస్థలు, డీఆర్డీవో, ఇస్రో, ఐఐఎస్సీ సంస్థల పనితీరుపై వక్తలు ప్రసంగించారు. ఈ సదస్సుల ద్వారా విద్యార్థులు చాలా విషయాలను అవగాహన పొందారని చంద్రమోహన్‌రెడ్డి వెల్లడించారు. విద్యార్థులతో పాటు ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్లు డా.వి.సైదులు, సుధ, దివిజ పాల్గొన్నారు.

22 నుంచి హైలైఫ్ బ్రైడ్స్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్

పెండ్లిళ్లు, పండుగ సీజన్‌ను పురస్కరించుకుని బ్రైడల్ కలెక్షన్లు, ఆభరణాలు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులను అందించేందుకు అక్టోబర్ 22 నుంచి 24 వరకు మాదాపూర్ నోవాటెల్‌లో 'హై లైఫ్ బ్రైడ్స్' పేరుతో ఫ్యాషన్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. కర్టెన్‌రైజర్ కార్యక్రమం బుధవారం బంజారాహిల్స్ రోడ్ నం.10లోని మార్క్స్‌మీడియా సెంటర్‌లో నిర్వహించారు. టాలీవుడ్ వర్ధమాన హీరోయిన్లు కాత్యాయని, బిందుకృష్ణ, మిస్‌ఇండియా తెలంగాణ ఉర్మిళా చౌహాన్ పాల్గొని సందడి చేశారు. - బంజారాహిల్స్

ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

ఫుట్‌పాత్‌లపై పార్కింగ్‌చేసిన వాహనాలను తొలగిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

ఖైరతాబాద్ : ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ అన్నారు. బుధవారం అమీర్‌పేట నుంచి పంజాగుట్ట వై – జంక్షన్ వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను డీపీసీ బీకే రాహుల్ హెగ్డే, ఏసీపీ హరిప్రసాద్, ఇన్‌స్పెక్టర్ బోసు కిరణ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఆక్రమణలను తొలగింపచేశారు.

మీడియాతో మాట్లాడుతూ.. అమీర్‌పేట, అమీర్‌పేట నుంచి పంజాగుట్ట వై – జంక్షన్, అక్కడి నుంచి గ్రీన్‌ల్యాండ్స్ వరకు కొందరు వీధి వ్యాపారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. తమ వెంట తెచ్చుకున్న వాహనాలను రోడ్లు, ఫుట్‌పాత్‌లపై ఉంచుతున్నారన్నారు. వారి చర్యల వల్ల పాదచారులకు నడిచే దారి లేక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే ఫోర్‌లేన్ రోడ్లను టూ.. లేన్లుగా మార్చారని, ఆక్రమణలను నిరోధించేందుకే క్లియరెన్స్ డ్రైవ్ చేస్తున్నామన్నారు. కానీ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. టూ వీలర్స్ పార్కు చేస్తున్నారని, కమర్షియల్ కాంప్లెక్స్ వద్ద కార్లు కూడా పెడుతున్నారని, కొందరు యజమానులే వీధి వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకొని తమ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న స్థలాన్ని ఇస్తున్నారని తెలిపారు. ఫలితంగా రాత్రి 11గంటల తర్వాత కూడా ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. అన్ని జంక్షన్లు జామ్ అవుతున్నాయని, రోడ్డు, ఫుట్‌పాత్ ఆక్రమణలను మానుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఏడాదిలోగా 25 నగరాల్లో టెలీటాస్క్ సేవలు

టెలీటాస్క్ గ్లోబల్ సీఈవో జాన్ వాండర్ బెకెన్

బంజారాహిల్స్, అక్టోబర్ 16 : ప్రపంచ ప్రఖ్యాతి పొందిన హోమ్ అటోమేషన్ టెక్నాలజీ సంస్థ 'టెలీటాస్క్' తెలంగాణలో తన మొట్టమొదటి కార్యాలయాన్ని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ప్రారంభించింది. బుధవారం రోడ్ నం.2లో టెలీటాస్క్ సంస్థ కార్యాలయాన్ని సంస్థ గ్లోబల్ సీఈవో జాన్ వాండర్ బెకెన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా హోమ్ అటోమేషన్ రంగంలో సేవలు అందిస్తున్నామన్నారు. ఇండ్లు, ఆఫీసుల్లో లైటింగ్ వ్యవస్థతో పాటు గృహ పరికరాలు, మ్యూజిక్ సిస్టమ్స్, ఎయిర్ ప్యూరిఫయర్లు తదితర అనేక వ్యవస్థలను అనుసంధానం చేస్తూ టెక్నాలజీ ద్వారా ఉపయోగించేందుకు వినియోగదారులు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. రానున్న 20 ఏండ్లల్లో హోమ్ అటోమేషన్ రంగం విస్తరించనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని 12 నగరాల్లో తమ సేవలు అందిస్తున్నామని, రానున్న ఏడాదిలోగా 25 ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ సీఈవో కల్యాణరామన్ పాల్గొన్నారు.

సంస్థ కార్యాలయంలో మాట్లాడుతున్న సంస్థ గ్లోబల్ సీఈవో జాన్ వాండర్ బెకన్

PUBLIC NOTICE

It is here by informed that my client **Smt. Thota Archana, C/o. T.Lakshmikantha Rao,** R/o. Villa No. MP4, Maple Town, Sun City, Hydershakote, R.R.Dist. is the owner of Plot bearing Nos. 31, 32 & 33 admeasuring 600 Sq.Yds. in Sy.Nos. 24/AA, & 25/AA, situated at Laxmiguda, Rajendranagar Municipality, Ranga Reddy Dist. having purchased the same vide Registered Sale Deed bearing Document No. 7789 of 2012, Dated 12-11-2012 from Mrs. B.Kalyani and Mr. C.Srinivasa Kameswara Rao **and she lost her original link documents bearing Sale Deed Nos. 8858 of 2004, Dated 20-11-2004 & 9167 of 2004, Dated 22-11-2004, both Registered at SRO Rajendra Nagar pertaining to above mentioned plots while she travelling from Suncity to Rajendra Nagar SRO.**

Further it is informed that, any person finding the above mentioned Title deed may return the same by way of registered post to the address given below or inform the undersigned by Telephone. any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 7 days from the date of publication of this notice with relevant documents in support of their claim, as otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- K.RAM RATAN REDDY, Advocate
#A 4/B, Ground Floor, Vikrampuri Colony,
Secundrabad-500 009, Telangana,
Cell: 9390399911 & 9393099911,
Email: kodiganti.3r@gmail.com